

మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

సోమవారం, అక్టోబర్ 30, 2023 పేజీలు :

## కేసీఆర్ ను ఢీకొట్టే

# దమ్ము ఎవరికీ లేదు

- ప్రతి ఇంట్లో సంక్షేమం ప్రతి మోమున సంతోశానికి కృషి చేశాం
- ఓరుగల్లు తూర్పున అభివృద్ధికి పట్టం కట్టండి
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** ప్రతి ఇంట్లో సంక్షేమం ప్రతి మోమున సంతోషం అనే లక్ష్యంతో కేసీఆర్ పాలన కొనసాగుతుందన్నారు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. బిఆర్ఎస్ యూత్ నాయకులు కమల్ వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన బీపీపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 70 మంది ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారిని కాపాడుకునే బాధ్యత తనదని ఎల్లవేళలా అండగా ఉంటానని తనని నమ్మి వచ్చిన వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా పని చేస్తానని తాము చేసిన అభివృద్ధికి, కేసీఆర్ నాయకత్వన నడవాలని నేడు కమల్ వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో జూలూరి రమేష్, వాజిద్, గజార్ల సాయిరాం, రంగరాజు హేమంత్, అరవింద్, హరీష్, రోహిత్, మహేష్, నితిన్, జియా, మాషుఖ్ తో పాటు 60 మంది పార్టీలోకి చేరడం సంతోషంగా ఉందన్నారు కారు గెలుపుకు ముందుండి నడిచి గులాబీ సర్కారు కోసం శ్రమయించాలని వారిని ఎమ్మెల్యే కోరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నరేందర్ చేసిన అభివృద్ధి మరొకసారి వరంగల్ తూర్పున విజయ దుందుబి మోగివనున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగిందని రానున్న రోజుల్లో భారీ చేరికలు ఉంటాయని మ్మెల్యే నరేందర్ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బసవరాజు చిన్న కుమార్, కుడా మాజీ డైరెక్టర్ మున్నా చిచ్చా, బిఆర్ఎస్ నాయకులు చెంచు నరేష్, గనిపాక అరుణ్, వంశీ, ఫక్రుద్దీన్, దిలీప్ రెడ్డి, వాజిద్, అఫ్జల్, అరుణ్, అక్బర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు

## సంక్షేమ పథకాలే

# బిఆర్ఎస్‌ని గెలిపిస్తాయి



**పరకాల టౌన్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ని మూడోసారి కూడా గెలిపిస్తాయని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని 19 వ వార్డు కి చెందిన కాంగ్రెస్ పార్టీ యువత చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్.పార్టీ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 60 ఏండ్ల పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. కరెంట్ కష్టాలతో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నేడు స్వరాష్ట్ర సాధన తరువాత 24 గంటల కరెంటు రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమని తెలిపారు.ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.పార్టీ లో చేరిన వారి లో ఎల్తురి సంపత్ వర్ధన్, రేణికుంట్ల రాహుల్, బొట్ల విష్ణు, బొజ్జ వినయ్, అర్రే చంటి,చంద్రగిరి ప్రవీణ్, చంద్రగిరి నవీన్, రొకండ్ల శేఖర్, దంద్ర ఆదిత్య, పాసుల రాకేష్, రొకండ్ల వికాస్, కొయ్యడా ప్రవీణ్, ఒంటెరు సమేదర్, సిలువేరు రమేష్, బొచ్చు సందీప్, రేణికుంట్ల కోటి, ఎల్తురి చిన్నా, బొచ్చు సందీప్, బాలు, బొట్ల మహేష్ తదితరులు ఉన్నారు.



- సాగునీరు అందక ఎండిపోతున్న వరి పొలాలు..!!
- పాలెం వాగు ప్రాజెక్టు నీరు వృధా.. మరమ్మతులకు నోచుకోని ప్రాజెక్టు కాలువ...
- ఆందోళనలో అన్నదాతలు



## తలాపునే నీరున్నా

# తడి అందకపాయే!

వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 29, మనం న్యూస్ : కష్టాన్ని నమ్ముకున్న కర్షకులకు కన్నీరే మిగులుతోంది. గంపెడాశలతో ఖరీఫ్ సాగుకు ఉపక్రమించిన వారి రైతులకు కష్టకాలం ఎదురైంది. ఈ ఏడాది మండలంలో ఖరీఫ్ సాగు ప్రారంభించిన నాటి నుండి రైతులు సాగునీటి కష్టాలు పడుతూనే ఉన్నారు. వరి పంట వేసిన తొలినాళ్లలో అడపాదడపా వర్షాలతో వరి సాగు కొంత పరవాలేదనిపించింది. కానీ గత నెల రోజులుగా వాతావరణం లో మార్పుల కారణానికి తోడు వరి పొలాలకు ప్రాజెక్టు, చెరువుల గుండా సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొన్నది. వెంకటాపురం మండలంలోని నూగురు వంటిమామిడి మహిళాపురం మల్లాపురం కత్రవాణిగుప్ప సాత్రాపురం పాలెం రామచంద్రాపురం ఆలుబాక పరిసర గ్రామాల్లోని వరి పొలాలు సాగునీరంధక అధిక శాతం ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. నూగురు చెరువు ఆయకట్టు రైతులు సాగునీటి సౌకర్యం ఉన్నా పంట పొలాలకు సాగునీరందని దుర్భర పరిస్థితి నెలకొన్నదని వాపోతున్నారు. నూగురు చెరువులో నీరు తగ్గిపోవడంతో ఆ చెరువు ఆయకట్టులోని పొలాలన్నీ ఎండిపోతున్నాయని, పాలెం ప్రాజెక్టులో నీరు ఉన్నా తమకు ఏమాత్రం ఉపయోగం లేకుండా పోతుందని సమీప ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలెంవాగు ప్రాజెక్టు కాలువ పరమతుల గుర్తై నిరంత ఎక్కడపడితే అక్కడ లీకేజీల కారణంగా వృధాగా పోతుందని, నూగురు చెరువుకు పంపితే తమ పంట పొలాలకు సాగునీరు అందే అవకాశం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రాజెక్టు కాలువ ద్వారా నీటిని నూగురు-మిగతా 2లో

### హామీ ఇస్తున్నా..

## అభివృద్ధి చేసి చూపిస్తా..

**- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి..**



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 29, మనం ప్రతినిధి:** హామీ ఇస్తున్నా..మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జంగెడులో ఆదివారం వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలను అమలు చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుంచి 50 యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా భూపాలపల్లి పట్టణ పరిధిలో 22 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు ప్రారంభించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో టీబీజీకేఎస్ కార్మిక నాయకులతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి, వారితో మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలిచిన రెండు పర్యాయాలు సింగరేణి కార్మికులకు 1000 ఇండ్ల చొప్పున మొత్తం 2000 ఇళ్లను నిర్మించడం జరిగిందన్నారు. భూపాలపల్లి బొగ్గుగని కార్మికులు డిస్మిస్ అయితే ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో తిరిగి విధులకు తీసుకుని రావడం జరిగిందని, గతంలో కూడా బావి లోపల ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులను నేరుగా వెళ్లి పరామర్శించడం జరిగిందని ఆయన తెలిపారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వేషాలపల్లి వార్డుకు చెందిన 50 మంది బిజెపి పార్టీ నాయకులు ఈ సందర్భంగా బీఆర్ఎస్ లో చేరారు.

## ఆన్ లైన్ లో పోలీస్ అధికారులకు శిక్షణ తరగతులు

**వరంగల్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** ఎన్నికల వేళ ప్రతి పోలీస్ అధికారికి ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన కల్పించడంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ప్రభుత్వ న్యాయవాది టి రాములు ఆధ్వర్యంలో సెంట్రల్ జోన్ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల నియమ నిబంధనలతో పాటు ఎన్నికల అనుబంధ నేరాలు నమోదు చేయాల్సిన సెక్షన్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ తరగతుల్లో సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి తోపాటు ఏసిపి లు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## గడప గడప కు ఆరు గ్యారెంటీ పథకాలు

**రఘునాథపల్లి, అక్టోబర్ 29, మనం న్యూస్ :** గడప గడపకు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను వేణుగోపాల్ స్వామి తండా, వీరారెడ్డి తండా, గోవర్ధనగిరి, గ్రామాల్లో పర్యటించి గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను వివరిస్తూ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం చేశారు ఉపాధ్యక్షుడు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ గోవర్ధనగిరి నుండి వేణుగోపాలస్వామి తండకు రోడ్డు మంజూరు చేస్తే దానికి కమిషన్లు అందలేదని చెప్పి సాంక్షన్ లెటర్ ను రద్దు చేశారని, అలాగే అశ్వరావు పల్లి నుండి వీరారెడ్డి తండా వరకు ఉన్న రోడ్డును మరమతుకు నిధులు మంజూరు చేయగా అక్కడ ఉన్నటువంటి లీడర్లు మరియు ఎమ్మెల్యే కమిషన్లు అడగడంతో ఆ కాంట్రాక్టర్ రోడ్డును మరవతు పనులను విరమించుకున్నారని తెలిపారు. గోవర్ధన్యగిరి గ్రామంలో మహిళా భవనం, పాల కేంద్రం, ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ప్రభుత్వం ఇవి కాకుండా సిసి రోడ్లు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్లేదని తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగాల జోగారెడ్డి, కౌసాని మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు తూముకుంట్ల మల్లారెడ్డి,సుల్తాన్ వీరారెడ్డి, కొలిపాక మల్లేశం, మేడిపల్లి వెంకటేశ్వర్లు, వేణు, కళ్ళకుల సత్యనారాయణ, నియోజవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరు పృధ్వి, కల్ల కోళ్ల కిషన్ పెండ్లి లావణ్య రెడ్డి పాల్గొన్నారు.

# తలాపునే నీరున్నా.. తడి అందకపాయే..!!

**మొదటి పేజీ తరువాయి.....** సమీపంలోని వివిధ చెరువులకు తరలించే విధంగా గతంలోనే ప్రభుత్వం గొలుసుకట్టు చెరువుల నిర్మాణానికి అనుసంధానం చేసినప్పటికీ, ప్రస్తుతం ఆయా చెరువులకు గుంటలకు నీరు అందని పరిస్థితి నెలకొన్నదని ఆ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు ప్రధాన కాలువ మరమ్మత్తులకు గురైన కారణంగా వివిధ చెరువులకు గుంటలకు మీరు అందడం లేదు. ప్రధాన కాలువకు ఆ ప్రాజెక్టు ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఎటువంటి మరమ్మతులు చేయకపోవడంతో ప్రాజెక్టు వల్ల ఏమాత్రం రైతులకు సాగునీటికి ఉపయోగ లేని పరిస్థితి ఏర్పడిందని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. వరి పంట పొట్ట కొచ్చిన దశలో నీరు అందకపోవడంతో ఎక్కువ శాతం వరి పొలాలు ఎండిపోతున్నాయని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వరి రైతులకు సాగునీరు అందించే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, పాలెం బాబు ప్రాజెక్టుకు సంబంధించిన ఇంజనీరింగ్ అధికారుల సైతం అన్నదాతల గోడు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో తమ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. తలాపునే ప్రాజెక్టు నీరు ఉన్న పంట పొలాలకు నీరందని దయనీయ పరిస్థితిలో ఈ ప్రాంత రైతాంగం వరి పంటను సాగు చేసే దుర్భర పరిస్థితి ఏర్పడిందని అన్నదాతలు కన్నీటి పర్యంతం అవుతున్నారు. చేతికి అంది వచ్చిన పంట చివరి దశలో నీరందక పంటలు ఎండిపోతుండడంతో అన్నదాత ఆవేదన వర్ణనాతీతంగా మారింది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వరి పంట సాగు చేస్తున్న తమకు వర్షాభావ పరిస్థితులకు తోడు ప్రాజెక్టులు చెరువుల గుండా నీరు అందకపోవడంతో తాము తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొన్న దని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి సత్వరమే తమ పొలాలకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, వరి పంట వేసిన రైతాంగం నష్టపోకుండా చూడాలని అన్నదాతలు కోరుతున్నారు.

### అతి గతి లేని కాంగ్రెస్ పార్టీకి

# ఓటు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుంది

**స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** అసెంబ్లి ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లోకి ప్రచారానికి వస్తున్న కాంగ్రెస్ నేతలను నిలదీయాలని నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో కలసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కడియం మాట్లాడుతూ శనివారం నిర్వహించిన ఆత్మీయ మహాసభను విజయవంతం చేసిన ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ నేతలు మరోమారు మోసపూరిత ప్రకటనలతో వస్తున్నారని వారిని నిలదీయాలని అన్నారు. తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, రైతులకు ఇరవై నాలుగు గంటల కరెంటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అందిస్తున్నారా అని ప్రశ్నించారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి



డికె శివకుమార్ ఇటీవల ఒక బహిరంగ సభలో రైతులకు ఐదు గంటల కరెంటు ఇస్తున్నట్లు స్పష్టంగా చెప్పారన్నారు. గత ప్రభుత్వాల పాలనలో కరెంటు కష్టాలు పడ్డామని, నేడు కేసిఆర్ పాలనలో ఉచితంగా ఇరవై నాలుగు గంటల కరెంటు ఇస్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచి మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఆనాడు దేవాదుల ప్రాజెక్టును రైతులకనుగునంగా రూపకల్పన చేసినట్లు తెలిపారు. తెలంగాణలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అందిస్తున్నారా అని ప్రశ్నించారు. మరోమారు అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. మండలంలోని శివునిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతీ గడపకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామ ఎంపిటిసి బూర్ల లతాశంకర్ ఏర్పాటుచేసిన సమావేశంలో కడియం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మరోమారు అవకాశం ఇవ్వండి ఘణనీయమైన అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. అనంతరం తాటికొండ గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాలకు చెందిన యువకులు 50 మంది కడియం శ్రీహరి, రాపోలు మధు సూదన్ రెడ్డిసమక్షంలో పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, అక్కనపల్లి బాలరాజు నీల గట్టయ్య, మండల పార్టీ అధ్యక్షుడు గణేష్, లింగారెడ్డి, రాజేష్ నాయక్, ఎంపీటీసీ రజాక్ యాదవ్, నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజు, మాజీ ఎంపీటీసీ ఉపేందర్, ఐలోని సుధాకర్, సానాది రాజు, రేఖ గట్టయ్య, ఆరెల్లి అశోక్ గౌడ్, తోట సత్యం, భూర్ల రాజు, భూర్ల శ్రీనివాస్, మారేడు పాక ఉమాశంకర్, గుర్రం శ్రీను, గుర్రం ఫాతికుమార్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

# నాలుగు సార్లు ఎమ్మెల్యే అయి ప్రజలకు చేసిందేమి లేదు ?

**హనుమకొండ, అక్టోబర్ 29, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరపున ఆదివారం కాజిపేట చౌరస్తా నుండి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలి నిర్వహించారు. అశేష జన వాహినీతో ర్యాలి కొనసాగింది. పెద్ద ఎత్తునర కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డికి మద్దతుగా ప్రజలు బైక్ ర్యాలిలో పాల్గొన్నారు. ఈ బైక్ ర్యాలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి శోభా రాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య పాల్గొన్నారు.అనంతరం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేసింది ఏమి లేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో కూరుకపోయింది. శాంక్షన్ అయిన నిధులు వినియోగించుకోలేనిర అసమర్థ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు..2018 నుంచి కొత్తగా రేషన్ కార్డులను, ఆసరా ఫించన్లను, బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేయలేదు. సంవత్సరానికి 100 చొప్పున 57 ఏళ్ళు దాటినా వారికీ కొత్త పెన్షన్లు ఇస్తానని ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఎస్సి, బిసి, మైనారిటీ వర్గాలకు కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు ఇప్పటి వరకు ఇవ్వలేదు. నిరుద్యోగులకు ప్రతి నెల రూ. 3016 నిరుద్యోగ భృతి చెల్లిస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామి ఇంతవరకు నెరవేర్చలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదినర ఏండ్లు గడుస్తున్న ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మేము నిరుపేద ప్రజలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకున్నాం. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకొని అందిన కాడికి దోచుకుంటుంది. రాష్ట్రంలో నియంత పాలనా నడుస్తోంది. ఇచ్చిన హామీలను పక్కన పెట్టి ఆర్భాటాలు, అబద్దాలు మాయమాటలతో పరిపాలన కొనసాగిస్తున్నారు. కాజిపేట బస్టాండ్, జూనియర్ కాలేజీ ఎక్కడి వేసిన గొంగళి అక్కడే ఉంది ఎన్నికల ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కాడు. తెలంగాణాలో అభివృద్ధి జరిగిందంటే అది కేవలం ఒక కేసిఆర్ కుటుంబానికి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కుటుంబమే. ఎల్లప్పుడూ ప్రజల్లో తిరుగుతూ ప్రజల సమస్యలపై పోరాడిన వారి కష్టం ఏందో నాకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ సుస్థిర పాలనను అందించేది కాంగ్రెస్ పార్టీ.

# ఆదివాసీలకు స్వయం పాలన ఏర్పాటు చేయాలి



**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 29, మనం న్యూస్ :** ఐదవ షెడ్యూల్ ఏరియాలోని ఆదివాసీలకు స్వయం పాలన ఏర్పాటు చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని నోగురు గ్రామ సమీపంలోని పోతురాజు కోటలో జరిగిన జీఎస్పీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలోని వన్ అఫ్ సెవెంటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. జీవో నెంబర్ మూడును తిరిగి అమలు చేయాలని, పెస చట్టాన్ని గ్రామాల్లో పటిష్టంగా అమలుపరచాలని కోరారు. ఆదివాసి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, ఏజెన్సీలోని గిరిజన ఇతరులను మైదాన ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సి నిర్వహించాలన్నారు. వెంకటాపురం, వాజేడు మండలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలపాలన్నారు. గోండ్వానా సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నోగురిలోని పోతురాజు కోటలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులుగా నూరు గ్రామానికి చెందిన రేగ గణేష్, ఉపాధ్యక్షులుగా చింత మోహన్, ప్రధాన కార్యదర్శిగా కనితి వెంకటకృష్ణ, కార్యదర్శులుగా మట్టి రమేష్, మడకం రవి, ఎల్లబోయిన ముతేష్, ప్రచార కార్యదర్శిగా పూనం ప్రతాప్, కమిటీ నిర్వాహక సభ్యులుగా పూనెమ్ గోవర్ధన్, పూనేమ్ మునేశ్వరరావు, పూనం సూర్యంలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## అజ్ఞాత మావోయిస్టు కుటుంబానికి
# దుస్తులు, బియ్యం పంపిణీ



**కాటారం, అక్టోబర్ 29, మనం న్యూస్ :** కాటారం మండలం దస్తగిరిపల్లి లో నివాసం ఉంటున్న అజ్ఞాత మావోయిస్ట్ అన్నె సంతోష్ కుటుంబ సభ్యులకు ఆదివారం ఎస్సై మ్యాక అభినవ్ దుస్తులు, నిత్యావసర వస్తువులు అందించారు. కాటారం మండలం దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు ఆన్నే సంతోష్ గత కొన్ని సంవత్సరాలుగా తమ కుటుంబ సభ్యులను వదిలి మావోయిస్టు పార్టీలోకి వెళ్లి పనిచేస్తున్నాడు, దీంతో తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ అభినవ్ అజ్ఞాత మావోయిస్టు సంతోష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ అజ్ఞాత మావోయిస్టులు సాధించేది ఏమి లేదని, సంతోష్ ఎక్కడ ఉన్న జనజీవన స్రవంతిలో కలసి, ప్రశాంత జీవనం గడపాలని అన్నారు. తన పై ఆధారపడిన తల్లిదండ్రుల కోసం మావోయిస్ట్ పార్టీని వీడి లొంగిపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎస్ఐ2 సురేష్, శిక్షణ ఎస్ఐ ప్రసాద్, గ్రామస్తులు ఐలి రాజబాబు, పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్ ను ఢీకొట్టే దమ్ము ఎవరికీ లేదు

**- ప్రతి ఇంట్లో సంక్షేమం ప్రతి మోమున సంతోశానికి కృషి చేశాం**

**- భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టండి**

**చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్**



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 29, మనం న్యూస్ :** ప్రతి ఇంట్లో సంక్షేమం..ప్రతి మోమున సంతోషం అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగుతుందని చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మన భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత గండ్ర వెంకటరమణారెడ్డి చేసిన అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రోజుకో షర్ట్ , పూటకో పార్టీ మారే వ్యక్తులను ప్రజలు నమ్మి మోసపోవద్దని, సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధియే తన ఎజెండాగా పనిచేస్తున్న ఎమ్మెల్యే గండ్రను ప్రజలు మరోసారి ఆదరించి అక్కున చేర్చుకుంటే..అవినీతిలేని, సమర్థవంతమైన పాలనను అందిస్తారని తెలిపారు.

## బిఆర్ఎస్‌లో చేరిన
# కాంగ్రెస్ యువ నాయకుడు



**ఆత్మకూరు, అక్టోబర్ 29, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు అర్షం విక్రమ్ పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువాకప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీకి విధేయతగా పనిచేసే వారికి ఖచ్చితంగా పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, నియోజకవర్గంలోని చాలా మంది యువత కు ప్రత్యేక స్థానం కల్పించామని వారు తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక విధానాలు కొనసాగిస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అర్షం బలరాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు మానగాని సాంబమూర్తి, సీనియర్ నాయకులు ఓదెలా రమేష్, మండల ప్రధానకార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ కాంతాల కేషవరెడ్డి, వార్డు మెంబర్ లు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో
# రక్తదాన శిబిరం



**వర్ధన్నపేట, అక్టోబర్ 29, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని ఏబీఎస్ ఫంక్షన్ హాల్ లో వర్ధన్నపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరనోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరమును ఏసిపి రఘుచందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, వర్ధన్నపేట, రాయపర్తి, జఫర్ఘడ్ ఎస్ఐ లు ప్రవీణ్ కుమార్, విజయ్ కుమార్, మహేందర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యేసయ్య కృపతో అందరూ బాగుండాలి

**-ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**




**వరంగల్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** ఆదివారం చర్చ్ ప్రార్థనల సందర్భంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నియోజకవర్గంలోని మన్నా చర్చికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఎమ్మెల్యేకు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాస్టర్ రెవరెండ్ రవికుమార్ మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆయన ఆత్మ శాంతి చేకూరాలని తన ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ తనపై ఉంటాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా తాను అహర్నిశలు శ్రమించి నియోజకవర్గం గొప్పగా అభివృద్ధి చేశానని నిరుపేదల మధ్య కలెక్టరేట్ ఏర్పాటుకు కృషి చేశానన్నారు. ఆ యేసయ్య కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని సంఘస్తులందరి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ తనపై ఉండాలన్నారు. పాస్టర్ రెవరెండ్ రవికుమార్ కుటుంబ సభ్యులతో పాటు క్రిస్టియన్ సోసైటీ మెంబర్స్ దీన్ దయాల్, అరుణ్ జేమ్స్, రాజు తదితరులు హాజరయ్యారు.



## బిఆర్ఎస్ లో చేరికలు...



**వరంగల్ టౌన్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు పెండెం శ్రీధర్, సునీల్ యాదవ్ అద్వర్యంలో పలువురు శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో నులుక మల్లికార్జున్, చిట్టిమల్ల కార్తీక్, సిరబోయిన రాజేందర్, చిలకమని దిలీప్ తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యెలుగం సత్యనారాయణ, వెంకటేష్, రవి కుమార్, గణేష్, సాయి నిఖిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు

## గీత కార్మికుడు మృతి



**వర్ధన్నపేట , అక్టోబర్ 29 , మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి మోపు తాడు జారీ క్రింద పడి చిర్ర. వెంకటయ్య అనే గీత కార్మికుడు మృతి.

## విస్తృత తనిఖీలు చేపట్టిన అధికారులు



**నడికూడ, అక్టోబర్ 29, మనం న్యూస్ :** వచ్చేనెల నవంబరు 30 వ తేదీన సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని మున్సిపాలిటీ విలీన గ్రామమైన సీతారాంపురంలో నడికూడ మండలం రామకృష్ణాపూర్ కంటాత్మకూర్, ధర్మారం గ్రామాల్లో ఎంసిసి టీం శేషాద్రి స్వామి ఆధ్వర్యంలో బెల్ట్ షాపులు వాహనాల తనిఖీలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎస్సై రవీందర్, ఎస్సై సత్యనారాయణ ఉన్నారు



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, అక్టోబర్ 29, మనం న్యూస్ :** మంగపేట మండల కేంద్రలోని గంపోనిగూడెం కు చెందిన మద్దెల వెంకటేష్ ఇటీవల మల్లూరు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి ఇంటి వద్దకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 29, మనం ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండలం లక్ష్మీపురంతండా గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి గండ్ర సత్యనారాయణ రావు ఆహ్వానించారు. అదేవిధంగా శాయంపేట మండల కేంద్రం నుండి బుడిగ జంగాల సంఘం అధ్యక్షుడు తూర్పాటి రాజయ్య, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి మారేపల్లి ప్రకాష్ లతో పాటు, మైలారం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచి ఏనుగుల అశోక్, వార్డు మెంబర్ నూనె ప్రకాష్ సహా 150 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరి తనకు అండగా నిలుస్తున్న నాయకులు, కార్యకర్తలందరినీ అభినందిస్తూ, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని, అందుకు కార్యకర్తలందరు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, శాయంపేట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు దూడపాక శంకర్, బుర్ర కొమురయ్య, మూల శంకర్ గౌడ్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చల్ల చక్రపాణి, దుబాసి కృష్ణమూర్తి, మారపెల్లి బుజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

### బాబు త్వరగా విడుదల కావాలని

# వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు



**స్టేషన్ఘన్పూర్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరగా ఆరోగ్యం కోలుకోవాలని త్వరగా విడుదల కావాలని శ్రీ పగులు వెంకటేశ్వర దేవస్థానంలో టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం నాయకులు ఎస్ కే రాజు కుటుంబ సమేతంగా వచ్చే ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తాడని సైకో ముఖ్యమంత్రి జగన్ ఆ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్లో కూడా చంద్రబాబు నాయుడు పట్ల అనేకమంది మేధావులు విద్యార్థులు వ్యాపారస్తులు వివిధ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు వివిధ పార్టీల చెందిన నాయకులు ఆయనకు సంఘీభావం తెలుపుతున్నారని ఇది గమనించకుండా సైకో ముఖ్యమంత్రి ఆయనను లోపట పెట్టలని చూస్తున్నాడని దీని తీవ్రంగా విమర్శిస్తున్నట్లు ఆయన తెలిపారు అందులో భాగంగానే ఈరోజు బుగులు వెంకటేశ్వర్ల దేవస్థానం రెండవ తిరుపతి దేవస్థానంగా పేరుగాంచిన ఇక్కడ ప్రత్యేకంగా పూజలు నిర్వహించామని వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానున్న రోజులలో తప్పకుండా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని సైకో ముఖ్యమంత్రిని గద్దె దించుతారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు ఈ రోజు ప్రతి మహిళ ప్రతి యువకుడు ప్రతి కార్యకర్త చంద్రబాబు నాయుడు కోసం పనిచేస్తున్నాడని నేను తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ వరకు సైకిల్ యాత్ర నిర్వహించామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

# కొమరం భీమ్ ఆశయాలను సమాధి చేస్తున్న రాజకీయ పార్టీలు !!

**-ఆదివాసీల ఓట్లు అడిగే నైతిక హక్కు పోదేం వీరయ్యకు లేదు... ఆదివాసీ సంఘాలు !!**

**-నిజాం నిరంకుశత్వంపై పోరాడి గెలిచిన గోండు వీరుడు !!**





**వెంకటాపురం నుగూరు, అక్టోబర్ 29, మనం న్యూస్ :** కొమరం భీమ్ ఆశయాలను నేటి రాజకీయ పార్టీలు సమాధి చేస్తున్నాయని ఆదివాసీ సంఘాల నాయకులు ఆరోపించారు. జల్ జంగిల్ జమీన్ నినాదం తో నిజాం నిరంకుశ విధానాలకు వ్యతిరేకం గా పోరాడిన గోండు వీరుడు కొమరం భీమ్ అని ఆదివాసీ నాయకులు కొనియాడారు . ఆయన పోరాట ఫలితంగానే నేడు ఆదివాసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులు లభించాయని తెలిపారు. ఆదివారం కొమరం భీమ్ వర్ధంతి సభ తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సిద్దబోయిన సర్వేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. దీనికి వివిధ ఆదివాసీ సంఘాల నాయకులుహాజరై మండల కేంద్రంలో ని కొమరం భీమ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ నర్సింహా మూర్తి, సోమరాజు, న్యాయవాది సమ్మయ్య మాట్లాడుతూ నిజాం నవాబ్ పాశవిక విధానాల పైన పోరాటం చేసి అసువులు బాసిన కొమరం భీమ్ వారసులు అయిన ఆదివాసీలు నేడు తెలంగాణ లో అస్తిత్వం కోసం పోరాటం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . కొమరం భీమ్ ఆశయాలు అమలు కు నోచుకోక పోవడం తో ఆదివాసీలు నిరాశ్రయులు అయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఎన్నికలు వచ్చినప్పటికి రాజకీయ పార్టీలు ఆదివాసీలకు ఎటువంటి భరోసా ఇవ్వలేక పోతున్నాయని మండిపడ్డారు. పదేళ్ళ అధికారం లో ఉన్న బీ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం ఆదివాసీలకు అండగా నిలువక పోగా, ఆదివాసీల హక్కులను కాలరాసిందని అన్నారు. అధికార పార్టీ అరాచకాలని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చోద్యం చూసాయని అన్నారు. నోరులేని అడవి బిడ్డల పక్షాన మాట్లాడాల్సిన ప్రతిపక్ష పార్టీలు మాట్లాడక పోవడం దుర్మార్గం అన్నారు. 11 గిరిజనేతర కులాలను ఎస్టీ జాబితాలో కలపాలని శాసన సభ తీర్మానం చేస్తున్న సమయం లో ఎమ్మెల్యే పోదేం వీరయ్య ఎందుకు అడ్డు చెప్పలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల హక్కులను, చట్టాలను కాపాడలేని పోదేం వీరయ్యకు ఓటు వేస్తే ఆదివాసీలు మరొక ఐదు ఏళ్ళు నష్ట పోక తప్పదన్నారు. ఏజెన్సీ చట్టాలు నిర్వీర్యం అవుతుంటే స్థానిక ఎమ్మెల్యే పోదేం వీరయ్య నోరు మెదపక పోవడం సిగ్గు చేటు అన్నారు. గిరిజనేతరుల పక్షాన నిలబడే పోదేం వీరయ్యకు ఆదివాసీల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు . పార్టీ ఏదైనా గెలిసిన ప్రతి ఎమ్మెల్యే గిరిజనేతరులకు బానిసలుగా మారిపోతున్నారని విమర్శించారు. గిరిజనుల పక్షాన నిలబడని అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఆదివాసీలు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్తారని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల లక్ష్యం గిరిజనులకు వ్యతిరేకం గా పని చేయడమే అని తెలిపారు. రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని ఆస్తులు సంపాదించు కోవడం, భూములు కబ్జా చేయడం వలస గిరిజ నేతరుల ప్రధాన లక్ష్యం అన్నారు. తమ ఆస్తులను కాపాడు కోవడం కోసమే ఏజెన్సీ లో కొంతమంది వలస గిరిజనేతరులు దొంగలు, దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్టు వలస గిరిజనేతరులు పార్టీలు పంచుకుంటున్నారని అన్నారు. ఆదివాసీ చట్టాలని అమలు చేస్తామని , ఏజెన్సీ నీళ్ళు, నిధులు, నియామకాలు ఆదివాసీలకు చెందాలని ఏ ఒక్క రాజకీయ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టో లో పొందు పరచక పోవడం చూస్తే ఆదివాసీల పైన పార్టీలకు ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థం అవుతోందని వారు అన్నారు. ఆదివాసీల పక్షాన నిలబడే వారికే ఆదివాసీలు ఓటు వేస్తారని తెలిపారు. ఆదివాసీ న్యాయవాది వాసం నాగరాజు,నాయకులు సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి, చిట్టిబాబు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# రియలేస్టేట్ కొమ్మూరికి రియల్గా బుద్ది చెప్పాలి

**- కాంగ్రెస్ పార్టీకి అమ్ముడు పోయిన కొమ్మూరిని రాజకీయ పొలిమేర దాటించాలి.**

**- నాలుగు పార్టీలు మారిన కొమ్మూరికి రాజకీయం చేసే అర్హత లేదు**

**- విమర్శలు చేస్తే ఊరుకునే ప్రసక్తేలేదు... రియలెస్టేట్ కాదు ఇది రాజకీయం**

**- కన్నతల్లి దండ్రుల భాగోగులు చూడని నీకు బీఆర్ఎస్ లీడర్లను విమర్శించే హక్కు లేదు. కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మెన్ సేవెల్ల సంపత్**



**జనగామ, అక్టోబర్ 29, మనం ప్రతినిధి :** విమర్శలు చేస్తే ఊరుకునేది లేదు ఇది రియల్ ఎస్టేట్ కాదు ఇది రాజకీయ రంగం నాలుగు పార్టీలు మారి కాంగ్రెస్ పార్టీకి అమ్ముడి పోయి కోట్ల రూపాయలు కుమ్మరించి కాంగ్రెస్ పార్టీలో టికెట్ తెచ్చుకుని 20 సంవత్సరాలుగా టీఆర్ఎస్ పార్టీలో ఎ క్రమశిక్షణగా పనిచేస్తున్న మాపై పేస్ బుక్ ద్వారా విమర్శలు చేస్తున్న రియలెస్టేట్ వ్యాపారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని జనగామ పొలిమేర దాటించడం కాయమని, రియలెస్టేట్ కొమ్మూరికి రియల్ గా బుద్ధి చెప్పాలని కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మెన్ సేవెల్ల సంపత్ అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని వీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది సంవత్సరాలలో వైఎస్ఆర్సిపీ, కాంగ్రెస్, బీజేపీ, పార్టీలలో పబ్బం గడిపి కాంగ్రెస్ పార్టీకి అమ్ముడుపోయిన నీన్ను జనగాను ప్రజలు ఎలా ఆదరిస్తారని అనుకుంటున్నావో సమాదానం చెప్పాలని, 5 సంవత్సరాలకోమారు పార్టీ మారి నీవు ఎగుర్తుకు ఓటు వేయమంటే ఆగుర్తుకు ఓటు వేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరని ఉద్యమ వీరుడైన తెలంగాణ ప్రధాత చంద్రశేఖర్ రావ్ ముఖం చూసి ప్రజలు ఓటు వేస్తే టీఆర్ఎస్ పార్టీలో గెలిచావే తప్ప నీన్ను ఏనాడు నియోజక వర్గ ప్రజలు ఆదరించలేదని , రాజకీయ రంగు మార్చే నీవు ఎలా గెలుస్తావో ప్రజలే తేల్చుతారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జనగామ చేర్యాల ప్రాంతానికి ఏం చేసావో మచ్చుకైనా చూపించాలని అన్నారు. కేసీఆర్కు అత్యంత దగ్గరైన పల్లా రాజేశ్వరెడ్డికి జనగామ టికేట్ ఇచ్చి సభ పెడితే సభకువచ్చిన జనాన్ని చూసి దిమ్మదిరిగిపోయి మాపై విమర్శలు చేస్తున్నాడని అన్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డిని జనగాను నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని కులాలు కుల సంఘాలు పల్లాను ఆదరించడం చూసి ఓర్వలేకనే పేస్ బుక్ ద్వారా ఎన్నోడో మాట్లాడిన మాటలను ప్రస్తుతం వైరల్ చేయడం సిగ్గుగా ఉండాలని అన్నారు. 40 సంవత్సరాలు సూదీర్ఘంగా పనిచేసిన పొన్నాల లక్ష్మయ్యను ఆదరించకుండా రేవంత్ రెడ్డి పైసలకు అమ్ముడు పోయి నీకు టికెట్ ఇచ్చాడే కాని నీపై ఉన్న ప్రేమతో కాదని అన్నారు. 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవచేస్తూ వచ్చిన పొన్నాలను ఆదరించని పార్టీ ప్రజలను ఆదరిస్తారంటే ఎవరు నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో పేర్ని స్వరూప, జూకంటి శ్రీశైలం, ఆలేటి రాజు, సేవెల్ల మదు తదితరులు ఉన్నారు.

# గర్మిళ్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**టేకుమట్ల, అక్టోబర్ 29, మనం న్యూస్ :** గర్మిళ్లపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబెల్లి విజేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి ప్రచారం చేస్తూ ప్రజలకు వివరించడం జరిగింది. రాబోయే నవంబర్ 30 తారీఖున భూపాలపల్లి నియోజకవర్గంలో జరగబోయే ఎన్నికల్లో గండ్ర సత్యనారాయణ రావు ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, భూపాలపల్లి నియోజకవర్గం కేంద్రంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు వైనాల రవీందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, మాదం కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, మాజీ సర్పంచ్ సోరూపక సదానందం, గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి మద్దెల కుమార్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు నల్లబెల్లి మొండయ్య, బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల రవి, ఎస్సీ సెల్ గ్రామశాఖ అధ్యక్షుడు దాసారపు మల్లేశ్, వివిధ గ్రామాల అధ్యక్షులు అనవేన మొగిలి, మామిడి చేరాలు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మనోహర్, మండల యువజన కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి ఈరవేన అజయ్, గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ తోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల నరేందర్, గాజు చంద్రయ్య, సదయ్య గౌడ్, ఈర్ల రాజు, పిట్టల సుధాకర్ గ్రామ యువజన నాయకులు కొలాని రాజ్ కుమార్, కానిగంటి మహేందర్, ఈర్ల కన్ని, కానిగంటి వెంకటేశం, కందుల రజినీకాంత్, నల్లబెల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ నోరువిప్పుతే పచ్చి అబద్ధాలే

**-ఆయన చుట్టూన్నది ఉద్యమ ద్రోహులే**

**-మాజీ మంత్రి, బీజేపీ అభ్యర్థి విజయరామారావు**



**లింగాల ఘనపురం, అక్టోబర్ 29, మనం న్యూస్ :** కేసీఆర్ నోరువిప్పుతే పచ్చి అబద్ధాలే ఆ మాటలు ప్రజలు నమ్మి మోసపోవద్దు అని మాజీ మంత్రి, బీజేపీ స్టేషన్ ఘనపూర్ అభ్యర్థి గుండె విజయ రామారావు అన్నారు. మండల కేంద్రంలోని కుర్మ సంఘం కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల అధ్యక్షులు సంపత్ అధ్యక్షత వహించగా బీజేపీ అభ్యర్థి విజయ రామారావు మాట్లాడుతూ కేసీఆర్ చుట్టూ ఉన్నది అంతా ఉద్యమ ద్రోహులే అని అన్నారు.నియోజకవర్గ కన్వీనర్ అంజి రెడ్డి, జిల్లా, మండల నాయకులు వెంకట్ రెడ్డి, నల్ల బాబు,ఎదునూరి నాగరాజు, కేమిడి నాగరాజు, కేమిడి వీరాస్వామి, దూసరి విజేయ్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు, అనంతరం అభ్యర్థిని సన్మానించారు

# బిఆర్ఎస్ లో చేరిన బీజేపీ అధ్యక్షుడు



**పరకాల టౌన్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** పరకాల పట్టణంలోని 2వార్డు బీజేపీ వార్డు అధ్యక్షులు బొచ్చు సంపత పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీ.ఆర్.ఎస్. లో చేరారు.వారికి ఎమ్మెల్యే చల్లా గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని, సంక్షేమ పథకాల్లో తెలంగాణ నెంబర్ వన్ ని, బీజేపీ పార్టీ పాలిస్తున్న రాష్ట్రంలో 24 గంటల కరెంటు, రైతు బీమా, రైతు బంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ తీరని అన్యాయం చేస్తుందన్నారు. ప్రజలందరు బీజేపీ చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను గమనించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచారని, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన బీజేపీ కి ఓట్లు ఎందుకు వేయాలి అని అన్నారు. కేంద్రంతో సహా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కొత్తగా ఇక్కడ చేసేదే మీలేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్, బీజేపీ నైజమని, ఆ పార్టీలతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ గూటికి చల్లా నారాయణ రెడ్డి



**కాటారం, అక్టోబర్ 29, మనం న్యూస్ :** కాటారం పిఏసిఎస్ చైర్మన్, చల్లా నారాయణ రెడ్డి భారతీయ జనతా పార్టీలో ఆదివారం చేరారు. కేంద్ర మంత్రివర్యులు, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గానికి చెందిన చల్లా నారాయణరెడ్డి, వారి అనుచరులు, ప్రజాప్రతినిధులు భారత జనతా పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.మొన్నటి వరకు బిఅర్ఎస్ పార్టీ తరుపున అసెంబ్లీ టికెట్ కోసం ఆశించిన చల్లా నారాయణ రెడ్డి కి టికెట్ రాకపోవడంతో బిఅర్ఎస్ కు రాజీనామా చేసి బీజేపీ లో చేరారు.

# మద్దతు ధర పొందండి

**-ఏపిఎం మాదారపు రవి**



**నర్మెట్ట, అక్టోబర్ 29, మనం న్యూస్ :** మండలంలోని వెల్దండ గ్రా మంలో ఉషోదయ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం మాదా రపు రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దని రైతులు ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోకండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కన్నయ్య వివోఏ లు ఇమ్మడి శోభారాణి, రావుల ప్రత్యూష, లింగాల భవాని, ఇమ్మడి కృష్ణవేణి, వివో కమిటీ సభ్యులు రాజేశ్వరి, కవిత, మేఘమాల, విజయ, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# అసత్యపు చేరికను ఖండిస్తున్నాను



**టేకుమట్ల, అక్టోబర్ 29, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెల్లంపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడైన కుమ్మరి రాజేందర్ అనే నన్ను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా కాంగ్రెస్ పార్టీ వాళు ప్రచారం చేసుకోవడానికి తీవ్రంగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు. ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో 2021 మలి దశ ఉద్యమం నుండి బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని, తెలంగాణ ఉద్యమ సమయంలో కవిగా గాయకునిగా రచయితగా అనేక చోట్ల ప్రదర్శన చేశానని, బిఆర్ఎస్ పార్టీలో క్రియ శీలక సభ్యునిగా పనిచేస్తున్న నన్ను బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మారాడని చెప్పడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో నా ఎదుగుదలను చూచి ఓర్వలేకనే నాపై అసత్యపు ఆరోపణ చేస్తున్నారని, నేను బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని, భూపాలపల్లి శాసనసభ అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఓటరు మహాసేయులను కోరుకుంటున్నానని బిఆర్ఎస్ పార్టీ వెల్లంపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు కుమ్మరి రాజేందర్ అన్నారు.

## సిబిసి చర్చ్ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని




**వరంగల్ టౌన్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని సిబిసి చర్చ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా నేడు చర్చిలో సమావేశానికి హాజరై ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఎమ్మెల్యేకు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సిబిసి చర్చ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పిఆర్.సాల్మన్ మరియు వారి కార్యవర్గంకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. సిబిసి చర్చ్ కు అభివృద్ధికి నిధులు కేటాయించి చర్చ్ అభివృద్ధికి ఎంతో కృషి చేశానన్నారు. సిబిసి చర్చ్ అంటే తనకు సెంటిమెంటని ఈ చర్చ్ లో జరిగే ప్రతి కార్యక్రమానికి తాను వస్తుంటానని ఎమ్మెల్యే అన్నారు. సిబిసి చర్చ్ కు కూతవేటు దూరంలో,నిరుపేదల మధ్య కలెక్టరేట్ ఏర్పాటుకు కృషి చేసి పరిసర ప్రాంతాలు ప్రజల ఆస్తి విలువ పెంచామని లేబర్ కాలనీ ఇక ధనవంతుల కాలనీ అన్నారు ఆ యేసయ్య ఆశీర్వాదంతో పాటు సంఘస్తులందరి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ తనకు అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా సిబిసి చర్చ్ పాస్టర్ బాబ్జి,పాస్టర్లు,మత పెద్దలు,సంఘ పెద్దలు,సంఘ కాపరులు,సంగస్థులు హాజరయ్యారు

### కిట్స్‌లో వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్

# టోర్నమెంట్-2023 ఘనంగా ప్రారంభోత్సవం







**వరంగల్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** ఈ ఆటల పోటీలను ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగా ఇండోర్ స్టేడియం లో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డబ్ల్యు డిటిటిఏ అధ్యక్షులు శ్రీ అకారపు హరీష్ అధ్యక్షత వహించారు. వరంగల్ జిల్లా టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్-2023 ని అక్టోబర్ 29-30, 2023 తేదీలలో ఇండోర్ స్టేడియం, కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ వరంగల్ (కిట్స్ వరంగల్-కిట్స్ డబ్ల్యు) లో నిర్వహిస్తుంది. ఈరోజు, దీనిని ముఖ్య అతిథి, కిట్స్ వరంగల్, ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి లాంచనంగా ఇండోర్ స్టేడియం లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి మాట్లాడుతూ యువత శారీరక ఆరోగ్యాన్ని, మానసిక దృఢత్వాన్ని కాపాడుకోవడానికి టేబుల్ టెన్నిస్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. టేబుల్ టెన్నిస్ హృదయ స్పందన రేటును పెంచుతుంది, కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది, కీళ్ల కదలికను స్థిరీకరిస్తుంది, కీళ్ల నొప్పులను నిర్మూలిస్తుంది. ఇది ప్రతిచర్య సమయాలను పదును పెడుతుంది. చేతి-కంటి సమన్వయాన్ని బాగా మెరుగుపరుస్తుంది, చివరకు యువతలో జీవన నాణ్యతను పెంచుతుంది అని తెలిపారు. ఈ సందర్భంగా డబ్ల్యుడిటిటిఏ అధ్యక్షులు అకారపు హరీష్ అధ్యక్షతన ప్రసంగించారు. టేబుల్ టెన్నిస్ ఒక సామాజిక క్రీడ. ఇది మెదడును పదునుగా ఉంచుతుంది సమతుల్యతను మెరుగుపరుస్తుంది. విద్యార్థుల, యువత లో క్రీడా స్ఫూర్తి నీ పెంపొందించే ఆటల పోటీ అని తెలిపారు. ఈ ఆటల పోటీలను వరంగల్ డిస్ట్రిక్ట్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ (డబ్ల్యు డిటిటి ఏ) వారి ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ టోర్నమెంట్‌లో అండర్-11, అండర్-13, అండర్-15, అండర్-17, అండర్ 19 బాల బాలికలకు మరియు పురుషుల, మహిళలకు టేబుల్ టెన్నిస్ పోటీలు క్రీడాకారులకు సింగిల్స్, డబుల్స్ పోటీలు నిర్వహిస్తారు అని సగర్వంగా తెలిపారు. ఈ రెండు రోజుల్లో 170 మంది పార్టిసిపెంట్లు ఆడుతున్నారు. గౌరవ అతిథి గా డబ్ల్యు డిటిటి ఏ సంయుక్త కార్యదర్శి అజ్మీరా జై సింగ్, డబ్ల్యు డిటిటి ఏ ప్రధాన కార్యదర్శి & ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగాధిపతి డాక్టర్ యం. శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఫాకల్టీ మహేష్, వెంకటస్వామి, హెడ్స్, డీన్లు, అధ్యాపకులు, సిబ్బంది, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ కెమిస్ట్రీ & పిఆర్ఓ డాడి. ప్రభాకరాచారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు బిగ్ షాక్...

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ లో చేరిక**

**-గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని**



వరంగల్ శివనగర్ అక్టోబర్ 29, మనం న్యూస్ : వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. నియోజకవర్గంలోని 35 వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, 35 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెంట్ కార్పొరేటర్,మినుముల శివనగర్ అధ్యక్షులు షేక్ అజ్మద్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి నేడు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో,నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కతమైందని ఉన్న కొంతమంది నాయకులు ఆ పార్టీని నమ్మలేక బిఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన మేము చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై నేడు పార్టీలో చేరిన షేక్ అజ్మద్ పార్టీలో సముచిత స్థానం కల్పించి అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు

## ఓటు అడిగే హక్కు బీజేపీకే ఉంది..

**- చందుపట్ల కీర్తి రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 29, మనం ప్రతినిధి:** ఓటు అడిగే హక్కు ఒక్క బీజేపీకి మాత్రమే ఉందని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జూకల్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమ్మేళనానికి ఆమె హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛభారత్ ప్రవేశపెట్టి వీధులన్నీ శుభ్రపరిచేలా ప్రధాని మోదీ ప్రయత్నాలు చేస్తే, ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం వీధి వీధినా బెల్టు షాపులు ఏర్పాటు అయ్యేలా చేశారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో దొంగ మాటలు చెప్పే వారికి ఓటు వేయవద్దని, బిజెపికి మాత్రమే ఓటు వేయాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలతో గ్రామాలను అభివృద్ధి చేస్తుంటే రాష్ట్ర సర్కారు డబ్బా కొట్టుకుంటుందని ఆరోపించారు. గ్రామాల్లో ఓటు అడిగే హక్కు బిజెపికి ఉందని ప్రతి ఒక్కరూ బీజేపీకే ఓటు వేయాలని కోరారు. తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని బిజెపి ప్రకటించడం హర్షనీయమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు నాగపురి రాజమౌళి గౌడ్, చదువు రామచంద్రారెడ్డి, చాడ రఘునాథరెడ్డి, పార్టీ జిల్లా మండల అధ్యక్షుడు కన్నం యుగంధర్, బుర్ర వెంకటేష్ గౌడ్, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ లో పోలీస్ అధికారులకు శిక్షణ తరగతులు

**వరంగల్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** ఎన్నికల వేళ ప్రతి పోలీస్ అధికారికి ఎన్నికల నియమ నిబంధనలపై అవగాహన కల్పించడంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ప్రభుత్వ న్యాయవాది టి రాములు ఆధ్వర్యంలో సెంట్రల్ జోన్ అధికారులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల నియమ నిబంధనలతో పాటు ఎన్నికల అనుబంధ నేరాలు నమోదు చేయాల్సిన సెక్షన్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ తరగతుల్లో సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి తోపాటు ఏసిపి లు, ఇన్స్పెక్టర్లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ మేడారంలో పూజలు..



**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 29, మనం ప్రతినిధి:** రాబోయే ఎన్నికల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ ఆదివారం బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి అర్బన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోకిడి అశోక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ములుగు జిల్లాలోని మేడారంలోని సమ్మక్క, సారక్క తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోకిడి అశోక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హయాంలో భూపాలపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో ఊహించని స్థాయిలో అభివృద్ధి చెందిందని, బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్దే తిరిగి ఎన్నికల్లో మళ్ళీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ని గెలిపిస్తుందన్నారు. ఎమ్మెల్యే గండ్ర భారీ మెజార్టీతో గెలవాలని కోరుతూ మేడారం సమ్మక్క, సారక్క తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించామని, ఆదివాసి తల్లుల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అధిక మెజార్టీతో గెలుస్తాడన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అర్బన్ బీఆర్ఎస్ నాయకులు గోగు మల్లయ్య, దొంగల శంకర్, బొచ్చు రవీందర్, బోయిని మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## పూటకో పార్టీ మార్చే నాయకులను నమ్మవద్దు

**- బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి**



**మొగుళ్లపల్లి, అక్టోబర్ 29, మనం న్యూస్ :** పూటకో పార్టీ మార్చే నాయకులను ప్రజలు నమ్మవద్దని, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి తెలిపారు జనాభాలో 60 శాతం ఉన్న బీసీలను ముఖ్యమంత్రి చేసే బాధ్యత భారతీయ జనతా పార్టీ తీసుకుందన్నారు. సిద్ధాంతం కోసం, పార్టీ పటిష్టత కోసం పనిచేసే కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలోనే ఉంటారని, భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేకమైన సంస్కరణలు చేపట్టి, భారతదేశాన్ని అన్ని రంగాల్లో పటిష్టం చేసి, దేశాన్ని ప్రపంచ దేశాల ముందు గర్వించదగ్గ దేశంగా నిలబెట్టిన ఘనత ప్రధాని నరేంద్రుడిదని కొనియాడారు. దేశ భద్రత కోసం సైనికులు ఏ విధంగా పనిచేస్తున్నారో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు దేశం కోసం ఆ విధంగా పనిచేస్తారని తెలిపారు. బిజెపి రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే బీసీ ముఖ్యమంత్రి అవుతాడని, ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుడిని ముఖ్యమంత్రిని చేసే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికైనా కుటుంబ పాలనను విడనాడి, జాతి ప్రయోజనాల కోసం పనిచేయాలని కోరారు. నియంత గడిల పాలనను అంతమొందించేందుకు కృషిచేసి ప్రజలంతా బిజెపిని ఆశీర్వదించి ఒకసారి అవకాశం కల్పిస్తే భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు.

## వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరిక



**వరంగల్ టౌన్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** 12 వ డివిజన్ దేశాయిపేటలో వివిధ పార్టీలనుండి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, డివిజన్ యూత్ నాయకులు రాంకి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# మల్లికార్జున ఖర్గేను కలసిన ఇందిర

**స్టేషన్ఘన్పూర్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** ఆదివారం శంషాబాద్ ఎయిర్పోర్టు లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లీకార్జున కర్గే నీ కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మాణిక్ రావ్ టాక్రేలను కలిసిన స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే టికెట్ కేటాయించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో కచ్చితంగా కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని నాపై నమ్మకంతో రాష్ట్ర



జాతీయ నాయకత్వం నాకు టికెట్ కేటాయించడం గర్వంగా ఉందని అన్నారు ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ అంటే నమ్మకంతో ఉన్నారని ఆ నమ్మకాన్ని నేనెప్పుడూ వమ్ము చేయనని ఆమె తెలిపారు. గ్రామాలలో ప్రచారంలో వెళుతున్న సందర్భాలలో అనేక ఇబ్బందులు పడుతున్న వారిని చూస్తున్నానని ప్రజలు నా దగ్గరకు వచ్చి టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని బయటపెడుతున్నారని గ్రామాలు ఇప్పటికి కూడా అభివృద్ధి కాలేదని భారత రాష్ట్ర సమితి నాయకులకే ప్రభుత్వ పథకాలు మరియు దళిత బంధు బీసీ బందు ఇలాంటి అందజేస్తున్నారని స్వయంగా చెప్పుతున్నారని ఆమె తెలిపారు రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వంలో తప్పకుండా ప్రజలకు న్యాయం చేస్తానని ఆమె హామీ ఇచ్చారు

# కాంగ్రెస్ ఖేల్ ఖతం

**- 40 ఏండ్ల పాటు కాంగ్రెస్ లో పని చేసిన సీనియర్ నాయకుడు బిఆర్ఎస్ లో చేరిక**

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని**

**వరంగల్ టౌన్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 25వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజు శిరీష శ్రీమాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అఖిలభారత యాదవ సంఘం అధ్యక్షులు ప్రతాప్ యాదవ్, ధర్మలు కుమార్, కృష్ణమూర్తి శ్రీను, సునీల్, సది, షరీఫ్ తోపాటు సుమారు 40 మంది నేడు ఎల్లం బజార్ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో



బిఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు ఈ నియోజకవర్గాన్ని విస్మరించి అభివృద్ధి చేయకుండా వదిలేశారని తమ సొంత లాభం కోసం మాత్రమే పాటుపడ్డారు తప్ప ప్రజల బాగోగుల కోసం ఏ రోజు కృషి చేయలేదన్నారు. తాను ఎమ్మెల్యే అయ్యాక నియోజకవర్గానికి 4100 కోట్ల అభివృద్ధి పనులను తీసుకొచ్చి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తున్నామన్నారు ఒక వైపు విద్యా మరోవైపు వైద్యంతో పాటు యువతకు ఉపాధి కల్పించే దిశగా తాము అడుగులు వేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. కరోనా కష్టకాలంలో 25వేల మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశామని, ఉపాది శిక్షణలో భాగంగా యువతీ యువకులకు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేశానన్నారు ఇలా ఎన్నో కార్యక్రమాలు తాను వ్యక్తిగతంగా చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల బాగు కోరి ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతున్న తనకు అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరారు. సుదీర్ఘ కాలం పాటు కాంగ్రెస్లో పనిచేసిన నాయకులను సైతం తమ వెంట వస్తున్నారంటే ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని వరంగల్ తూర్పు నియోజకవర్గం అందరి సహకారంతో గొప్పగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాబోవు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి వరంగల్ తూర్పున గులాబీ జెండా ఎగరేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బసవరాజు శిరీష శ్రీమాన్, డివిజన్ అధ్యక్షులు అల్తాఫ్, జెడ్ఆర్సిసి మెంబర్ చింతాకుల సునీల్, గోరంట్ల రాజు, మాశుఖ్, అక్రమ్, మస్తాన్ గుమ్మడి శ్యాం, డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు హాజరయ్యారు.

# బీఆర్ఎస్‌లో 'చల్లా'కు భంగపాటు

**- పార్టీ కోసం కష్టపడినా దక్కని టికెట్..**

**- మనస్థాపంతో బిజెపి గూటికి..**

**జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 29, మనం ప్రతినిధి :** బీఆర్ఎస్ లో చల్లా నారాయణ రెడ్డికి భంగపాటు జరిగింది. పార్టీ కోసం కష్టపడి పని చేసినా మంథని టికెట్ దక్కకపోవడంతో మనస్తాపం చెంది ఆదివారం బీజేపీ గూటికి చేరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పీఏసీఎస్



చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. మంథని నియోజకవర్గంలోని మండలాల్లో కలియ తిరుగుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేశారు. పిఏసిఎస్ చైర్మన్ గా వ్యవహరిస్తూనే, ఆపదలో ఉన్న పార్టీ నాయకులను, కార్యకర్తలను పరామర్శిస్తూ తోచిన సాయాన్ని అందజేస్తూ అండగా నిలిచారు. ఆయా మండలాల్లో పార్టీని కాపాడుతూ కార్యకర్తలకు ధైర్యంగా నిలిచారు. కష్టపడి పనిచేసి మంథని ఎమ్మెల్యే టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేశారు. ఈసారి ఎమ్మెల్యే టికెట్ వస్తే టిఆర్ఎస్ నుండి బరిలో దిగి తనదైన శైలిలో చక్రం తిప్పి, విజయం సాధించాలనే పట్టుదలతో ఉన్న చల్లా నారాయణరెడ్డి కి చుక్కెదురైంది. ఆ పార్టీలో నారాయణ రెడ్డికి భంగపాటు జరిగినట్లైంది. ఎమ్మెల్యే టికెట్ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినా విఫలం కావడంతో తీవ్రమనస్థాపానికి గురయ్యారు. ఈ పరిస్థితులలో బీఆర్ఎస్ పార్టీలో ఇమడలేక బిజెపి వైపు అడుగులు వేశారు. ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీలో చేరారు. కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చల్లా నారాయణ రెడ్డి, తన అనుచరులు, ప్రజాప్రతినిధులతో కలిసి భారత జనతా పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. అసెంబ్లీ టికెట్ ఆశించిన చల్ల నారాయణరెడ్డికి టికెట్ రాకపోవడంతో బీఅర్ఎస్ కు రాజీనామా చేయడం, వెంటనే బీజేపీ లో చేరడంతో మంథన నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు మారనున్నాయి.

## వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరిక



**వరంగల్ టౌన్, అక్టోబర్ 29, మనం న్యూస్ :** 12 వ డివిజన్ దేశాయిపేటలో వివిధ పార్టీలనుండి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, డివిజన్ యూత్ నాయకులు రాంకి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



**ములుగు, అక్టోబర్ 29, మనం న్యూస్ :** మంగపేట మండల కేంద్రలోని గంపోనిగూడెం కు చెందిన మద్దెల వెంకటేష్ ఇటీవల మల్లూరు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి ఇంటి వద్దకు ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మండల సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క



**ములుగు, అక్టోబర్ 29, మనం న్యూస్ :** మల్లంపల్లి మండల కేంద్రంలోని ఎడ్ల మోహన్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబాన్ని ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే దనసరి సీతక్క ఆదివారం పరామర్శించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్‌ను నమ్మరు

**-బిజెపికి ఓటు వెయ్యరు..**
**-పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**
**-కంఠాత్మకూరు గ్రామం నుండి కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో పలువురి చేరిక**



**నడికూడ, అక్టోబర్ 29, మనం న్యూస్ :** ప్రజల అకాంక్షలను అనుగుణంగా సీయం కేసీఆర్ పరిపాలన కోనసాగిస్తున్నారని, ప్రజా, రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు కావాలంటే మరోసారి బిఆర్ఎస్ ను ఆశీర్వదించాలని పరకాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని వారి నివాసంలో నడికూడ మండలం కంఠాత్మకూరు గ్రామం నుండి పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి చల్లా ధర్మారెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఉన్న హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. కేసీఆర్ భరోసా పేరుతో ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో 93 లక్షల మంది రేషన్ కార్డు దారులకు బీమా సౌకర్యం, సన్న బియ్యం, సౌభాగ్య లక్ష్మి కింద రూ. 3 వేలు భృతి, రూ. 400 లకే సిలిండర్, రైతుబంధు, ఆసరా ఫించన్ల పెంపు వంటి పథకాలను ప్రతి ఇంటికెళ్ళి వివరిస్తూ ఓట్లు అడగాలని బీఆర్ఎస్ క్యాడర్ కు పిలుపునిచ్చారు. ఎన్నికలు ముగియక ముందే కాంగ్రెస్ నాయకులు పగటి కలలు కంటున్నారని, ఇప్పుడే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినట్లు, సీయం అయినట్లు భ్రమల్లో ఉన్నారని కాంగ్రెస్ నాయకుల తీరుపై ధ్వజమెత్తారు. రైతుబంధు ఆపాలని కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ది చెప్పుతారని వెల్లడించారు. రైతు వ్యతిరేఖ కాంగ్రెస్ పార్టీని అడుగడుగునా నిలదీయాలని కోరారు. కాంగ్రెస్ మెనిపెస్టోను ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. బీజేపీ కేవలం మతం ఆధారంగా ఓట్లు దండుకోవాలని చేస్తుందని, ప్రజలు బీజేపీని నమ్మె పరిస్థితి లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మరు,బిజెపి పార్టీకి ఓటువేయరని అన్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్, బిజెపిల అడ్రస్ గల్లతవ్వడం ఖాయమని, పరకాలలో గులాబీ జెండా మూడో సారి ఎగురవేయడం, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు బాషిక శ్రీనివాస్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి గూడూరు మధుకర్, సామాజి ప్రసాద్, రాజమల్లు, సాంబయ్య, మన్నేపురి కుమార్ (జానీ), సామాజి రాజేందర్ (కోటి), సారయ్యలతో పాటు 50 మందికిపైగా పార్టీలో చేరారు.

## చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన

# ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్





**వరంగల్ అక్టోబర్ 29, మనం న్యూస్ :**వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని చార్బోలి నోబెల్ ఫంక్షన్లో జరిగిన చేరికల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా సిఐటియు ఉపాధ్యక్షులుగా మహమ్మద్ మహబూబ్ పాషా వారి బృందం సుమారు 50 మంది తో పాటు మైనారిటీ మహిళలు నేడు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో మైనార్టీ మహిళలకు షాదీ ముబారక్ ఇచ్చిన చరిత్ర ఏ నాయకుడికి లేదని అది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే సాధ్యమైందన్నారు. ఆసరా పెన్షన్ 2వేల నుండి 5వేలకు వికలాంగుల పెన్షన్ 4వేల నుండి 6వేలకు పెంచుతున్నారని

మహిళలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మూడు వేల రూపాయలు అందించబోతున్నారని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకే అందిస్తామని ముఖ్యమంత్రి గారు మేనిఫెస్టోలో చేర్చడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. 11 సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను ఓట్లుగా వాడుకున్నారే తప్ప వారి అభివృద్ధికి తోడ్పాటు నందించలేదన్నారుమైనారిటీలను గొప్పగా ఆదుకొని వారి అభివృద్ధికి తోడ్పాటు ఇచ్చింది కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనన్నారువరంగల్ తూర్పులో మైనార్టీలకు భారీగా నిధులు



కేటాయించడం జరిగిందని మైనారిటీ బంధుతో సాయపడ్డామన్నారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని బలపరుస్తూ కారు గుర్తుపై ఓటు వేసి తనకు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు ముఖ్య నాయకులు హాజరయ్యారు